RNI-TELTEL/2017/72695

8 జూలై 2023

# శుభ తెలంగాణ

శనివారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 6, సంచిక :123

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.


## వరల్డ్ హాటెస్ట్ డే: ఒకేవారంలో మూడుసార్లు అత్యధిక ఉష్ణోగ్రతల రికార్డు బ్రేక్

సోమ, మంగళ వారాల రికార్డును దాటేసి గురువారం అత్యధిక ఉష్ణోగ్రత జులై 6న ప్రపంచ సగటు ఉష్ణోగ్రత 17.23 డిగ్రీల సెల్సియస్ మున్ముందు మరింత అత్యధిక ఉష్ణోగ్రతలు



వివరాలు 2లో..

## ఒడిశా రైలు ప్రమాదం: ముగ్గురు రైల్వే సిబ్బంది అరెస్ట్



రైల్వే శాఖకు చెందిన ముగ్గురు ఉద్యోగులను అరెస్ట్ చేసిన సీబీఐ

సాక్ష్యాలను నాశనం చేయడం సహా పలు అభియోగాలు

అరెస్టైన వారిలో సెక్షన్ ఇంజినీర్లు, టెక్నీషియన్లు

వివరాలు 2లో..



## 4 రాష్ట్రాలకు ఎన్నికల ఇన్ చార్జ్ లను నియమించిన బీజేపీ అధిష్టానం

4 రాష్ట్రాలకు ఎన్నికల ఇన్ చార్జ్ లను నియమించిన బీజేపీ అధిష్టానం

తెలంగాణకు బీజేపీ ఎన్నికల ఇన్ చార్జ్ గా ప్రకాశ్ జవదేకర్

సహ ఇన్ చార్జ్ గా సునీల్ బన్సల్

వివరాలు 2లో..

## భయపడే వాడు మోదీ కాదు.. తగ్గేదే లేదు



తాను దేనికీ భయపడే వాడిని కాదన్న ప్రధాని మోదీ

కాంగ్రెస్ పార్టీ పేదల శత్రువు అని ఆరోపణ

చత్తీస్‌గఢ్‌లో మార్పు గాలి వీస్తోందని వ్యాఖ్య

వివరాలు 2లో..

## కేసీఆర్ కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** నీళ్లు, నిధులు, నియమాకాల సెంటిమెంటుతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్.. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను విస్మరించారని బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యానించారు. సింగరేణిపై కేసీఆర్ అజమాయిషీ చెలాయిస్తూ.. సంస్థకు చెందిన సొమ్మును సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాలకు అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు. సింగరేణి ప్రాంతాలకు అన్యాయం చేస్తున్నారని

వివరాలు 2లో..



## గుజరాత్ హైకోర్టులో రాహుల్ గాంధీకి చుక్కెదురు



- మోదీ ఇంటి పేరుపై అనుచిత వ్యాఖ్యల కేసు
- తనపై ఉన్న నేరారోపణలను కొట్టివేయాలని కోరుతూ గుజరాత్ హైకోర్టులో రాహుల్ పిటిషన్
- కింది కోర్టు తీర్పును సస్పెండ్ చేయడానికి నిరాకరించిన హైకోర్టు

వివరాలు 2లో..



# ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం

హౌరా నుంచి సికింద్రాబాద్ వస్తున్న రైలు

బీబీ నగర్ మండలంలో ప్రమాదానికి గురైన ఎక్స్ ప్రెస్

పూర్తిగా తగలబడిపోయిన నాలుగు బోగీలు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఫలక్ నుమా ఎక్స్ ప్రెస్ లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. హౌరా నుంచి సికింద్రాబాద్ కు వస్తున్న ఈ ఎక్స్ ప్రెస్ యాదాద్రి జిల్లా బీబీ నగర్ మండలం పగిడిపల్లి – బొమ్మాయిపల్లి మధ్య అగ్నిప్రమాదానికి గురైంది. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాకున్నా.. షార్ట్ సర్క్యూట్ కారణం కావచ్చని భావిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ఒక్కసారిగా రైల్లో మంటలు చెలరేగాయి. ఆరు బోగీలకు మంటలు అంటుకోగా... నాలుగు బోగీలు పూర్తిగా తగలబడిపోయాయి. తొలుత పొగలు వచ్చిన వెంటనే ప్రయాణికులు రైలు చైన్ లాగి కిందకు దిగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అగ్ని ప్రమాదంలో ప్రయాణికులు ఎవరికీ ప్రమాదం జరగలేదు. ప్రమాద స్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. మరోవైపు దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ హుటాహుటిన ప్రమాద స్థలికి బయల్దేరారు.

## రైలు ప్రమాదంపై తెలంగాణ డీజీపీ ట్వీట్

అగ్ని ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదన్న డీజీపీ

ప్రయాణికులందరినీ బస్సుల్లో తరలించామని వెల్లడి

7 బోగీల్లో మంటలు చెలరేగాయని, 3 బోగీల్లో మంటలను ఆర్పివేశారని ట్వీట్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** హౌరా నుంచి సికింద్రాబాద్ వస్తున్న ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. యాదాద్రి జిల్లా బీబీ నగర్ మండలం పగిడిపల్లి – బొమ్మాయిపల్లి మధ్య ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై తెలంగాణ డీజీపీ అంజనీ కుమార్ స్పందించారు. అగ్ని ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం

వివరాలు 2లో..

## మోదీ పర్యటనకు కేసీఆర్ దూరం..

తెలంగాణ పుట్టుకనే ప్రశ్నించారన్న కేటీఆర్



నేడు తెలంగాణ పర్యటనకు వస్తున్న మోదీ

తెలంగాణపై మోదీ మొసలి కన్నీరు కారుస్తున్నారన్న కేటీఆర్

ఏ మొహం పెట్టుకుని తెలంగాణకు వస్తున్నారని ప్రశ్న

వివరాలు 2లో..

## ఛత్తీస్ గఢ్ లో మళ్లీ కాంగ్రెస్ దే అధికారం



- ఛత్తీస్ గఢ్ అసెంబ్లీలో మొత్తం స్థానాల సంఖ్య 90
- కాంగ్రెస్ కు 53 నుంచి 60 స్థానాలు వస్తాయని సర్వేలో వెల్లడి
- బీజేపీ 20 నుంచి 27 స్థానాలకే పరిమితమవుతుందన్న సర్వే

వివరాలు 2లో..

## మాది న్యూట్రిషన్.. విపక్షాలది పార్టిషన్ రాజకీయాలు



- 1500 మంది ఆశా వర్కర్లకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు అందించిన మంత్రి
- ఆశా వర్కర్లు వేతనం పెంచాలని అడిగితే గుర్రాలతో తొక్కించారని విమర్శ
- దేశంలోనే అత్యధిక వేతనం తెలంగాణలోనే ఉందని వెల్లడి

వివరాలు 2లో..

# మాది న్యూట్రిషన్.. విపక్షాలది పార్టిషన్ రాజకీయాలు

**హైదరాబాద్** : బీఆర్ఎస్ ప్రభుత్వం న్యూట్రిషన్ రాజకీయాలు చేస్తే, విపక్షాలు పార్టిషన్ రాజకీయాలు చేస్తున్నాయని మంత్రి హరీశ్ రావు విమర్శించారు. జీహెచ్ఎంసీ పరిధిలో కొత్తగా రిక్రూట్ అయిన 1500 మందికి పైగా ఆశావర్కర్లకు శిల్పకళా వేదికపై మంత్రి అపాయింట్‌మెంట్ ఆర్డర్లను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... వేతనం పెంచాలని కోరిన ఆశా వర్కర్లను గుర్రాలతో తొక్కించిన చరిత్ర గత ప్రభుత్వాలది అన్నారు. దేశంలోనే ఆశా వర్కర్లకు అత్యధిక వేతనం తెలంగాణలోనే ఇస్తున్నామన్నారు. ప్రతిపక్షాలు నరంలేని నాలుక అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ సొంత రాష్ట్రంలోనూ ఆశా వర్కర్లకు వేతనాలు అంతంతమాత్రమే అన్నారు. ఈ నెల నుండి ఆశాలకు స్మార్ట్ ఫోన్ బిల్లులను కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా సిబ్బంది పని చేయాలని సూచించారు. వైద్య సిబ్బంది దేవతల్లా కనిపిస్తారని, ప్రభుత్వాసుపత్రులపై ప్రజలకు విశ్వాసం పెరిగిందన్నారు. దీనిని నిలబెట్టుకోవాలని సూచించారు. ఒకప్పుడు ఏ రోగం వచ్చినా గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులకు వెళ్లేవారమని, తెలంగాణలో ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. సీఎం కేసీఆర్ హైదరాబాద్‌లో 350 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేశారని, దీంతో ఉస్మానియా, గాంధీ హాస్పిటళ్లలో ఓపీ శాతం తగ్గిందన్నారు.
గ్రేటర్ పరిధిలో మూడు ఎంసీహెచ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేసీఆర్ కిట్‌తో మాతా శిశు మరణాలను తగ్గించామన్నారు. పైసా ఖర్చు లేకుండా టీ–డయాగ్నొస్టిక్స్‌లో ఉచితంగా 134 పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు.

# కేసీఆర్ కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు

- మొదటి పేజి తరువాయి
చెప్పారు. మందమర్రిలో బీఎస్పీ జిల్లా కార్యాలయాన్ని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ అర్చన, మద్దెల భవాని, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఎంవీ గుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం కేవలం కమీషన్ల కోసమే ప్రాజెక్టును రీ డిజైన్ చేసి మేడిగడ్డ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టును కట్టి వేల కోట్ల అవినీతికి పాల్పడిందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. దాదాపు 50 నుంచి 60 వేల కోట్ల ఖర్చయ్యే ప్రాజెక్టు నిర్మాణానికి కేసీఆర్ సర్కార్ లక్షా 15 వేల కోట్లకు పెంచి.. రాష్ట్రంపై ఆర్థిక భారం మోపారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మంచిర్యాల జిల్లాకు చుక్కనీరు కూడా రాని పరిస్థితి నెలకొందన్నారు. ప్రాజెక్టు నిర్మాణ పనులను ఆంధ్రప్రదేశ్ కు చెందిన కాంట్రాక్టర్లకు, తమ బంధువులకు కేసీఆర్ అప్పగించారని ఆరోపించారు.
25 వేల మంది
పోడు భూముల లబ్ధిదారులు ఉంటే కేవలం 200 మందికి మాత్రమే పోడు భూముల పట్టాలు ఇచ్చారని చెప్పారు. పోడు భూములు సాగు చేసుకునే వారందరికీ పట్టాలు ఇస్తామని చెబుతూనే.. గతంలో ఉన్న పోలీసు కేసుల సాకు చూపుతూ అనర్హులంటూ పట్టాలు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు.

# ప్రధాని మోదీ వరంగల్ పర్యటన షెడ్యూల్ ఇదే

- మొదటి పేజి తరువాయి
ఏర్పాటు చేశారు. వరంగల్, హనుమకొండలో పోలీసులు అధికారులు ట్రాఫిక్ రూల్స్ తో పాటు పలుచోట్ల ఆంక్షలు విధించారు. ఉదయం 4 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని వరంగల్ పోలీసులు వెల్లడించారు.

**మోదీ టూర్ షెడ్యూల్ ఇదే..**

- శనివారం ఉదయం 7:35 గంటలకు ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసి నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి హైదరాబాద్ హకీంపేటకు 9.25 గంటలకు చేరుకుంటారు.
- హకీంపేట నుంచి హెలికాప్టర్ ద్వారా 10:15 గంటలకు వరంగల్‌లోని మామునూర్ ఏరోడ్రమ్‌కు చేరుకుంటారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా భద్రకాళి దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేయనున్నారు.
- ఆ తర్వాత ఆలయం నుంచి నేరుగా హనుమకొండ సుబేదారి ఆర్ట్స్ కళాశాల మైదానానికి చేరుకుని వ్యాగన్ పరిశ్రమ నిర్మాణానికి వర్చువల్‌గా భూమిపూజ చేయనున్నారు. అక్కడే ఏర్పాటు చేసిన వేదిక నుంచి 11.45 నుంచి మధ్యాహ్నం 12.20 గంటల వరకు బహిరంగసభలో మాట్లాడనున్నారు.
- అనంతరం మధ్యాహ్నం 1.40కి తిరిగి హకీంపేటకు చేరుకుని ప్రత్యేక విమానంలో రాజస్థాన్‌కు వెళ్లనున్నారు.
- ప్రధాని నరేంద్ర మోదీ వరంగల్ పర్యటన నేపథ్యంలో విస్తృతస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు డీజీపీ అంజనీకుమార్ తెలిపారు. డీజీపీ గురువారం పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



నిర్వహించి మాట్లాడారు. ప్రధాని పర్యటనకు ఇబ్బందులు తలెత్తకుండా రెవెన్యూ, రోడ్లు, భవనాలు, రైల్వే తదితర శాఖలతో సమన్వయం చేసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు.

- మోదీకి స్వాగతం పలుకుతూ నగరంలో ఇప్పటికే బీజేపీ నేతలు భారీ ఫ్లెక్సీలు, కటౌట్లు ఏర్పాటు చేశారు. ఇటు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎస్పీజీ, ఆక్టోపస్, గ్రేహౌండ్స్, సివిల్ పోలీసులతో నాలుగంచెల భద్రత కల్పించారు. పదివేల మంది పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు. 30 వాహనాలతో నగరంలో పలు మార్లు ట్రయల్ రన్ చేపట్టారు. కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి సభా ఏర్పాట్లను దగ్గరుండి చూసుకుంటున్నారు. కిషన్?రెడ్డి ఆధ్వర్యంలో 5 లక్షల జనసమీకరణే లక్ష్యంగా ఏర్పాట్లు చేశారు.
- మోదీ టూర్ నేపథ్యంలో పీఎం సెక్యూరిటీ చూసే స్పెషల్? ప్రొటెక్షన్? గ్రూప్? (ఎస్?పీజీ)తో పాటు గ్రేహౌండ్స్, ఆక్టోపస్? ఆఫీసర్లు ఇక్కడే మకాం వేసి బందోబస్త్ ఏర్పాట్లు చూస్తున్నారు. ఇప్పటికే ఎస్?పీజీ బలగాలు సభాస్థలిని తమ కంట్రోల్ లోకి తీసుకున్నాయి. గురువారం (జులై 6న) గ్రేహౌండ్స్, ఆక్టోపస్? అడిషనల్? డీజీపీ విజయ్?, పలువురు అధికారులతో సెక్యూరిటీపై రివ్యూ చేశారు. హనుమకొండ, వరంగల్? సిటీల చుట్టూ 20 కిలోమీటర్ల పరిధిని నో ఫ్లై జోన్?గా ప్రకటించారు. గ్రేటర్ వరంగల్ అంతా 144 సెక్షన్? విధించారు. భారీ బహిరంగ సభ నేపథ్యంలో ట్రాఫిక్? మళ్లింపు చర్యలు చేపట్టారు.

**రూ.6,100 కోట్ల పనులకు శంకుస్థాపన**

- రూ.6,100 కోట్ల అభివృద్ధి పనులకు మోదీ శంకుస్థాపనలు చేయనున్నారు. రూ.5,550 కోట్ల విలువ చేసే 176 కిలో మీటర్ల నేషనల్ హైవేలు ఇందులో ఉన్నాయి. 108 కిలో మీటర్లు మంచిర్యాల, వరంగల్? మీదుగా వెళ్లే నాగ్‌పూర్ – విజయవాడ ఎన్?హెచ్? 45 కారిడార్?తో పాటు ప్రస్తుతం ఉన్న కరీంనగర్?%-- %వరంగల్ 68 కిలో మీటర్ల ఎన్?హెచ్ 65 డబుల్?లైన్ రోడ్లను నాలుగు లైన్ల రోడ్లుగా డెవలప్? చేసే పనులకు భూమిపూజ చేయనున్నారు. దీంతోపాటు మరో రూ.500 కోట్లకు పైగా నిధులతో ఏర్పాటు చేయనున్న కాజీపేట రైల్వే వ్యాగన్? మాన్యుఫ్యాక్చరింగ్? యూనిట్?కు శంకుస్థాపన చేస్తారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ బొమ్మ-బోరుసు లాంటివి..

# నీతివంతమైన పాలన తెస్తాం



హైదరాబాద్ :బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బొమ్మ, బొరు సు లాంటివని.. ఆ రెండు పార్టీల డీఎన్ఏ ఒకటేనని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీజేపీ ఏనాడూ కాంగ్రెస్‌తో గానీ, బీఆర్ఎస్‌తో గానీ కలిసిన దాఖలాలు లేవన్నారు. కానీ.. గతంలో ఆ రెండు పార్టీలు కలిసి పని చేశాయని, ప్రభుత్వాన్నీ పంచుకున్నాయని అన్నారు. వరంగల్ జిల్లాలోని హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానాన్ని సందర్శించిన కిషన్ రెడ్డి.. అక్కడ ప్రధాని నరేంద్ర మోదీ సభా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం సభా ప్రాంగణంలో మీడియాతో మాట్లాడుతూ.. చారిత్రాత్మకమైన వరంగల్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారి వస్తున్నారన్నారు.రూ.6,109 కోట్లు జాతీయ రహదారులకు, రూ.521 కోట్లతో కాజీపేటలో రైల్వే వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌కు మోడీ శంకుస్థాపన చేస్తారని కిషన్ రెడ్డి తెలిపారు. తొలి దశలో రూ.521 కోట్లతో రైల్వే వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌ని ఏర్పాటు చేస్తున్నామని.. దీని వల్ల 3వేల మందికి ఉద్యోగా అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ఇందుకు తాను ప్రధాని మోడీకి తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. రేపు ప్రధాని మోడీ మూడు రాష్ట్రాల్లో పర్యటిస్తారని.. మొదట వరంగల్‌కు వస్తారని తెలియజేశారు. అభివృద్ధి కార్యక్రమాలు, అధికారిక కార్యక్రమాల అనంతరం విజయ సంకల్ప సభ ముఖ్యమైందని.. ఇది రాజకీయంగా ఎంతో కీలకమైన సభ అని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా బీజేపీపై అబద్ధాలు కుట్రపూరితంగా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ఏ విధంగా పోరాడుతున్నామో మోడీ వివరిస్తారని వెల్లడించారు. కల్వకుంట్ల కుటుంబ పాలనకు చరమగీతం పాడేలా బీజేపీ కృషి చేస్తోందన్నారు.ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించిన కిషన్ రెడ్డి.. కల్వకుంట్ల కుటుంబ ప్రభుత్వాన్ని ఫామ్ హౌస్‌కు పరిమితం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. కేసిఆర్ ప్రభుత్వం కమిషన్‌ల, వాటాల ప్రభుత్వంగా మారిందని వ్యాఖ్యానించారు. పెట్టుబడుల ప్రభుత్వంగా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉందని.. బహుళజాతి కంపెనీలకు భారత్ కేరాఫ్ అడ్రస్‌గా మారిందని అన్నారు. అతిపెద్ద ఆర్థికాభివృద్ధి దేశంగా ఐదోస్థానంలో మనం ఉన్నామన్నారు. తాము తెలంగాణలో అధికారంలోకి వస్తే.. నిజమైన, నీతివంతమైన పాలనను తీసుకువస్తామని హామీ ఇచ్చారు.

## వరల్డ్ హాటెస్ట్ డే: ఒకేవారంలో మూడుసార్లు అత్యధిక ఉష్ణోగ్రతల రికార్డు బ్రేక్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** వరల్డ్ హాటెస్ట్ డేగా... ఒకే వారంలో మూడుసార్లు రికార్డులు బ్రేక్ అయ్యాయి. యూఎస్ నేషనల్ సెంటర్స్ ఆన్ ఎన్విరాన్‌మెంటల్ ప్రకారం ప్రపంచ సగటు ఉష్ణోగ్రతలు పెరగుతున్నాయి. వరల్డ్ హాటెస్ట్ డేగా గత రికార్డును సోమవారం, ఆ తర్వాత మంగళవారం తిరగరాశాయి. ఆ గరిష్ఠాలను గురువారం బద్దలు కొట్టి, వరల్డ్ హాటెస్ట్ డేను నమోదు చేసింది. ప్రభుత్వ ఏజెన్సీ ప్రకారం ప్రపంచ సగటు ఉష్ణోగ్రత గురువారం 17.23 డిగ్రీల సెల్సియస్ (63.01 ఫారెన్ హీట్)కు చేరుకుంది. కొన్నిరోజులుగా అమెరికా, చైనాలో తీవ్రమైన వేడి గాలులు వీస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. అధిక ఉష్ణోగ్రత కారణంగా మెక్సికోలో 100 మందికి పైగా మరణించారు. జూన్ ఎప్పుడూ అత్యంత వేడి కలిగిన నెల అని యూరోపియన్ యూనియన్ కు చెందిన కోపర్నికస్ క్లైమేట్ ఛేంజ్ సర్వీస్ వెల్లడించింది. 2019 జూన్ లో నమోదైన అత్యధిక ఉష్ణోగ్రతల రికార్డును ఈ జూన్ దాటేసింది. ఇటీవల ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతున్నందున ఈ ఏడాది మరిన్ని గరిష్ఠ ఉష్ణోగ్రత రికార్డులు నమోదయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయని అంచనా వేస్తున్నారు. ముమ్ముందు మరిన్ని అత్యధిక ఉష్ణోగ్రత రోజులను చూస్తామని బంగ్లాదేశ్ కు చెందిన ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ క్లైమేట్ చేంజ్ అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ సలీముల్ హుక్ ఓ ప్రకటనలో తెలిపారు.

## గుజరాత్ హైకోర్టులో రాహుల్ గాంధీకి చుక్కెదురు

పరువునష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి గుజరాత్ హైకోర్టులో చుక్కెదురయింది. మోదీ ఇంటి పేరును కించపరుస్తూ వ్యాఖ్యలు చేశారన్న పరువునష్టం కేసులో రాహుల్ కు సూరత్ ట్రయల్ కోర్టు రెండేళ్ల జైలు శిక్షను విధించిన సంగతి తెలిసిందే. దీంతో ఆయన లోక్ సభ పదవిని కోల్పోయారు. ఈ నేపథ్యంలో ట్రయల్ కోర్టు తీర్పును గుజరాత్ హైకోర్టులో రాహుల్ సవాల్ చేశారు. తనపై ఉన్న నేరారోపణలను కొట్టివేయాలని కోర్టును కోరారు. రాహుల్ పిటిషన్ ను విచారించిన హైకోర్టు... కింది కోర్టు తీర్పును సస్పెండ్ చేయడానికి నిరాకరించింది.
లోక్ సభ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న తరుణంలో గుజరాత్ హైకోర్టు తీర్పు కాంగ్రెస్ కు పెద్ద ఎదురు దెబ్బగానే చెప్పుకోవాలి. ఈ కేసులో ఆయనకు ఊరట లభించకపోతే పార్లమెంటు ఎన్నికల్లో ఆయన పోటీ చేయడానికి అవకాశం ఉండదు. మరోవైపు రాహుల్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశాలు ఉన్నాయి.

## భయపడే వాడు మోదీ కాదు.. తగ్గేదే లేదు

తాను దేనికీ భయపడే వాడిని కాదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. చత్తీస్‌గఢ్‌లో అవినీతి ప్రభుత్వాన్ని బీజేపీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ రోజు చత్తీస్‌గఢ్‌లో పర్యటించిన ప్రధాని.. ఆ రాష్ట్ర సీఎం భూపేశ్ బఘేల్ సమక్షంలోనే కాంగ్రెస్ లక్ష్యంగా మాటల దాడి చేశారు.
చత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో రూ.7,600 కోట్ల ప్రాజెక్టుల్లో కొన్ని ప్రారంభించి, మరికొన్నింటికి శంకుస్థాపన చేసిన ప్రధాని.. తర్వాత నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. "భయపడే వాడు మోదీ కాదు. కాంగ్రెస్ అడ్డుకునేందుకు ఎంత ప్రయత్నించినా.. చత్తీస్‌గఢ్ సంక్షేమం కోసం అడుగు ముందుకే వేస్తాను. వెనక్కి తగ్గేదే లేదు" అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల శత్రువు అని ఆరోపించారు.
చత్తీస్‌గఢ్‌లో మార్పు గాలివీస్తోందని ప్రధాని చెప్పారు. "ఛత్తీస్‌గఢ్ అభివృద్ధికి అడ్డుగోడలా ఓ పంజా (హస్తం) నిలిచింది. అది కాంగ్రెస్ పంజా. మీ హక్కులను లాగేసుకుంటోంది. మిమ్మల్ని దోచుకోవాలని, ఛత్తీస్‌గఢ్‌ను నాశనం చేయాలని నిర్ణయించుకుంది" అని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## ఛత్తీస్ గఢ్ లో మళ్లీ కాంగ్రెస్ దే అధికారం

:డిసెంబర్ లో జరగనున్న ఛత్తీస్ గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని పీపుల్స్ పల్స్ సంస్థ నిర్వహించిన సర్వేలో వెల్లడయింది. వరుసగా రెండో సారి హస్తం పార్టీ అధికారాన్ని చేపడుతుందని తేలింది. ఛత్తీస్ గఢ్ అసెంబ్లీలో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అధికారాన్ని చేపట్టాలంటే 46 స్థానాల్లో గెలవాల్సి ఉంటుంది. పీపుల్స్ పల్స్ సర్వే ప్రకారం కాంగ్రెస్ కు 53 నుంచి 60 స్థానాలు వస్తాయి. బీజేపీ 20 నుంచి 27 స్థానాలకే పరిమితం కానుంది. బీఎస్పీ, ఇతర ప్రాంతీయ పార్టీలు, ఇండిపెండెంట్ లకు ఒక్కో స్థానం వచ్చే అవకాశం ఉంది. గత ఎన్నికలతో పోలిస్తే కాంగ్రెస్ పార్టీకి ఓట్ల శాతం కూడా పెరగనున్నట్టు సర్వేలో తేలింది. 2018లో కాంగ్రెస్ కు 43.03 శాతం ఓట్లు రాగా... వచ్చే ఎన్నికల్లో 46 శాతం ఓట్లు రానున్నాయని వెల్లడయింది. ఇదే సమయంలో బీజేపీకి కూడా ఓట్ల శాతం 33 నుంచి 38 శాతానికి పెరగనుంది.

## ఒడిశా రైలు ప్రమాదం: ముగ్గురు రైల్వే సిబ్బంది అరెస్ట్

ఒడిశాలోని బాలేశ్వర్ వద్ద గత నెలలో జరిగిన ఘోర రైలు ప్రమాదం కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ రైల్వే శాఖకు చెందిన ముగ్గురు ఉద్యోగులను శుక్రవారం అరెస్ట్ చేసింది. ఈ ప్రమాద ఘటన కేసును సీబీఐ దర్యాప్తు చేస్తోంది. ఈ ప్రమాదంలో నేరపూరిత కుట్ర దాగి ఉందా? అనే కోణంలో విచారణ చేపట్టింది. అయితే తాజాగా అరెస్టైన ముగ్గురిపై సాక్ష్యాలను నాశనం చేయడం వంటి అభియోగాలను మోపింది. అరెస్టైన వారిలో సీనియర్ సెక్షన్ ఇంజినీర్ (సిగ్నల్) అరుణ్ కుమార్ మహంత, సెక్షన్ ఇంజినీర్ అమీర్ ఖాన్, టెక్నిషియన్ పప్పు కుమార్ లను అరెస్ట్ చేశారు.
వారిపై నేరపూరిత హత్య, సాక్ష్యాలను నాశనం చేసినట్టు అభియోగాలు మోపారు. ఈ ముగ్గురి చర్యలు ప్రమాదానికి దారితీశాయని విచారణలో వెల్లడైంది. ఒడిశాలో జరిగిన ఈ రైలు ప్రమాద ఘటనలో 293 మందికి పైగా మరణించగా, 1,000 మందికి పైగా గాయపడ్డారు.

## 4 రాష్ట్రాలకు ఎన్నికల ఇన్ చార్జ్ లను నియమించిన బీజేపీ అధిష్టానం

**హైదరాబాద్** :బీజేపీ అధిష్టానం తెలంగాణపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. ముఖ్యంగా ఈ ఏడాది డిసెంబర్ లో ఎలక్షన్స్ జరగనున్న ఐదు రాష్ట్రాలపై దృష్టి సారించింది. రాబోయే ఎన్నికల్లో ఈ ఐదు రాష్ట్రాల్లోనూ బీజేపీని అధికారంలోకి తీసుకురావాలని వ్యూహా రచన చేస్తోంది. ఇందులో భాగంగానే నాలుగు రాష్ట్రాలకు సీనియర్ నాయకులను ఎన్నికల ఇన్ చార్జులుగా నియమించింది. తెలంగాణ, రాజస్థాన్, ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ఎన్నికల ఇన్ చార్జ్ లను నియమించారు. బీజేపీ తెలంగాణ ఎన్నికల ఇన్ చార్జ్ గా కేంద్ర మాజీ మంత్రి ప్రకాశ్ జవదేకర్ ను నియమించారు. ఎన్నికల సహా ఇన్ చార్జ్ గా సునీల్ బన్సల్ ను నియమించారు.

## మోదీ పర్యటనకు కేసీఆర్ దూరం..

**హైదరాబాద్** :ప్రధాని మోదీ తెలంగాణ పర్యటనకు వస్తున్న సంగతి తెలిసిందే. ఆయన పర్యటనకు ముఖ్యమంత్రి కేసీఆర్ కు కూడా ఆహ్వానం అందింది. అయితే మోదీ పర్యటనకు కేసీఆర్ దూరంగా ఉండనున్నారు. మంత్రి కేటీఆర్ స్పందిస్తూ మోదీ పర్యటనను బహిష్కరిస్తున్నామని చెప్పారు. తెలంగాణ పుట్టుకనే అవమానించిన వ్యక్తి మోదీ అని, ఏ మొహం పెట్టుకుని ఆయన తెలంగాణకు వస్తున్నారని మండిపడ్డారు. విభజన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదని విమర్శించారు. తెలంగాణపై మోదీ మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. గుజరాత్ లోని కోచ్ ఫ్యాక్టరీకి రూ. 20 వేల కోట్లు ఇచ్చిన మోదీ... తెలంగాణకు కేవలం రూ. 521 కోట్లు మాత్రమే ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. మరోవైపు రేవంత్ రెడ్డిపై కేసీఆర్ విమర్శలు గుప్పించారు. గాంధీభవన్ లో గాడ్సే దూరాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఆరెస్సెస్ వ్యక్తి రేవంత్ అని అన్నారు. భూదందాలు చేసే వ్యక్తులే ధరణిని వద్దంటున్నారని దుయ్యబట్టారు.

## రైలు ప్రమాదంపై తెలంగాణ డీజీపీ ట్వీట్

- మొదటి పేజి తరువాయి
సంభవించలేదని చెప్పారు. "భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో ప్రయాణికులందరినీ సురక్షితంగా కిందికి దించేశాం. వారిని బస్సుల్లో తరలించాం" అని ట్వీట్ చేశారు. పోలీసులు, అగ్నిమాపక శాఖ, రైల్వే శాఖ సమన్వయంతో పనిచేస్తున్నాయని, ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని, ఎవరూ గాయపడలేదని పేర్కొన్నారు.
సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. "మొత్తం 18 కోచ్‌లలో 11 కోచ్‌లను వేరు చేసి.. వాటిని సురక్షితంగా తరలించారు. 7 బోగీల్లో మంటలు చెలరేగాయి. అందులో 3 బోగీల్లో మంటలను ఆర్పివేశారు" అని చెప్పారు.

# మన్సూరాబాద్ పెద్ద చెరువును దత్తత తీసుకున్న: గ్రీన్ లీవ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పెద్ద చెరువును గ్రీన్ లీవ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులచే కలిసి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రీన్ లీవ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఎంతో ఉదారమైన మనస్సుతో ముందుకు వచ్చి మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పెద్ద చెరువును దత్తత తీసుకోవడం జరిగింది అని తెలిపారు. రాబోయే రోజుల్లో చెరువు ఎంతో సుందరికారణ చేయడం జరుగుతుందని అన్నారు. చెరువు చుట్టూ ఉన్న కొంత మేర స్థలంలో చిన్న పిల్లలు ఆడుకోవడానికి అన్ని సకల సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే సుందరమైన పచ్చిక బయళ్లు ఎర్పాటు చేయడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే కూర్చోవడానికి అందమైన బల్లలు కూడా ఎర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఒక అద్భుతమైన చెరువుగా తీర్చిదిద్దడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే ప్రక్కనే ఉన్న అమ్మదయ కాలనీలో పార్క్ ను అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో నేను కార్పొరేటర్ గా ఉన్న సమయంలో అనగా 06.04.2018 నందు జీఓ. 560 క్రింద చెరువు సుందరికరణ పనుల్లో భాగంగా కొంతమేర నిధులు తీసుకొచ్చి చెరువును అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు ఇట్టి చెరువును రెండవ స్థాయికి తీసికొనిపోవడం జరుగుతుంది అని తెలిపారు. చెరువును దత్తత తీసుకుని అభివృద్ధి చేయడానికి ముందుకు వచ్చిన గ్రీన్ లీవ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులకు సుధీర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బారాస పార్టీ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు జగదీష్ యాదవ్, అనిల్ చౌదరి మరియు గ్రీన్ లీవ్స్ సంస్థ సభ్యులు శ్రీశ్రీరెడ్డి, రఘు మరియు పలువురు కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## గాజుల గట్టు సర్పంచ్, ఉప సర్పంచుల సస్పెన్షన్ ఉపసంహరణ.



**మహబూబాబాద్ శుభ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గాజులగట్టు గ్రామపంచాయతీ సర్పంచ్, ఉపసర్పంచ్ పడిగే. వసంత, ఎలికట్టే. వెంకన్న 6 నెలల సస్పెన్షన్ ను ఎత్తివేసి విధుల్లో చేరాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఉత్తర్వులు రావడంతోనూ, మరియు ప్రజలకు అందుబాటులో తెలంగాణ ప్రభుత్వ అధికారం ను వినియోగించుకోవాలని ఎంపీఓ కురుమచాలెన్ చంద్రమోహన్, సూపర్డెంట్ ఫోరిక కరన్ సింగ్ లు వారికి ప్రభుత్వ బాధ్యతలు అందించడం జరిగింది. గ్రామపంచాయతీలో సస్పెన్షన్ కు కారమై కారణమైన లావాదేవీలను జమ చేసి పైకం చెల్లించి యధావిధిగా విధులను నిర్వర్తించాలని ప్రభుత్వ అధికారులు వారికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ నునావత్ రమేష్ నాయక్, ఎంపీటీసీ 1 కత్తి స్వామి జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి యాకుబ్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరం. శ్రీపాల్ రెడ్డి, డి ఎస్ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకై తన వంతు ప్రయత్నం చేస్తా

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకై తన వంతు ప్రయత్నం చేస్తున్నానని, జర్నలిస్టులందరికీ న్యాయం చేస్తానని ఎమ్మార్డీసీ మాజీ చైర్మన్, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జర్నలిస్టుల కుటుంబాలతో మాట ముచ్చట కార్యక్రమం పోస్టర్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలో జర్నలిస్టులకు అందరికీ సరిపడే ప్రభుత్వ స్థలం లేని కారణంగా కొంత ఆలస్యం జరుగుతుందని అన్నారు. గత మూడు నెలలుగా తాను జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నానని తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ భూమి లేని కారణంగా భూమి కోసం పక్క నియోజకవర్గ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిని కలిసి తమ జర్నలిస్టుల కోసం కొంత ప్రభుత్వ భూమి కేటాయించాలని కోరినట్లు వెల్లడించారు. ఎల్బీనగర్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం తాను తీవ్రంగా ప్రయత్నిస్తున్నానని, త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ఐఐటీ సీటు సాధించిన చర్లపాలెం విద్యార్థిని




**తొర్రూర్ శుభ తెలంగాణ :** దేశవ్యాప్తంగా నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ఐఐటీ సీటు సాధించిన చర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు వాణిశ్రీ సత్తా చాటింది జాతీయ స్థాయిలో నిర్వహించిన జేఈ ఈ అడ్వాన్స్ లో 4651 ర్యాంకు సాధించి మొదటినుండి చర్లపాలెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి వరకు చదివి 10 జిపిఎస్ సాధించింది నెక్కొండలోని ఇంటర్మీడియట్ టిఎస్ఆర్ జె సి ఎంపీసీలో 976 మార్కులు సాధించింది అనంతరం ఐఐటి కోచింగ్ నిమిత్తం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రీ కోచింగ్ సోషల్ వెల్ఫేర్ గురుకుల సొసైటీ నిర్వహించిన ఉచిత కోచింగ్ కు ఎంపికై హైదరాబాదులోని గౌలి దొడ్డి సంవత్సరం కాలం పాటు ఐఐటి కోచింగ్ తీసుకొని ఐఐటి సీటుకు అర్హత సాధించింది ఈ సందర్భంగా తల్లిదండ్రులు వాణిశ్రీ కి స్వీటు తినిపించి ఆనందం వ్యక్తం చేశారు తండ్రి ధర్మారపు నాగయ్య తల్లి మహేశ్వరి వీరి యొక్క మొదటి కుమార్తె ఉస్మానియా మెడికల్ కళాశాలలో మెడిసిన్ చదువుతున్నది మారుమూల గ్రామమైన చర్లపాలెం గ్రామం నుంచి దళిత నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి ప్రతిభ ఎవరి సొంతం కాదని నిరూపించింది గ్రామ ప్రజలు ఉపాధ్యాయులు ప్రజలు మట్టిలో మాణిక్యం నీ పెద్దమనుషులు గ్రామ ప్రజలు ఉపాధ్యాయులు పలువురు అభినందించారు వాణిశ్రీ ఐఏఎస్ కావడమే తన లక్ష్యమని అన్నారు

## కుట్టు శిక్షణతో మహిళలకు ఉపాధి ఎంపిపి తూర్పాటి చిన్న అంజయ్య

● జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్

**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** మండలంలోని నాంచారి మడూర్, గ్రామ%శీ%లో మూడవ విడత కుట్టు మిషన్లను పంపిణీ చేసిన ఎంపీపీ తూర్పాటి అంజయ్య, జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఐకేపీ, శ్రీనిధి సంస్థల సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాలను సద్వినియోగం చేసుకుని, ఆర్థిక స్వావలంబన సాధించాలని కోరారు. గ్రామాల్లోని మహిళలు, చదువుకుని ఖాళీగా ఉన్న యువతులలో దాగి ఉన్న ప్రతిభా పాఠవాలను గుర్తించి శాస్త్రీయ పద్ధతిలో కుట్టు శిక్షణలలో తగు శిక్షణను ఇచ్చి తద్వారా గ్రామీణ పరిశ్రమలు స్థాపించేందుకు నిరుద్యోగ యువతకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నారన్నారు. ఈ కుట్టు మిషన్ల శిక్షణ కోసం సెర్ప్ నుంచి రూ. 10వేలు,
స్త్రీ నిధి నుంచి రూ. 7 వేలు చొప్పున ఒక్కొకరిపై రూ. 17 వేలను ఖర్చు చేస్తుందన్నారు.
రూ. 5 కోట్ల ఖర్చుతో పాలకుర్తి నియోజకవర్గం లోని 3,000 మంది మహిళలకు రాష్ట్రమంత్రి శ్రీ దయాకర్ రావు ఉచిత కుట్టు శిక్షణను అందిస్తున్నారని తెలిపారు. దీనిని మహిళా లోకం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. , వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచులు గుంటుక యాదలక్ష్మి, పోసాని పుష్పలీల, ,జాటోతు శారదా, లకావత్తు శోభన, సరస్వతి, సీసీలు ఉషారాణి, , తదితరులు పాల్గొన్నారు.



## మోడీ గారి బహిరంగ సభ విజయవంతం చేయాలి.

బిజెపి ఎస్సి మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల భాషా



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** ప్రధాని నరేంద్ర మోడీ గారు రేపు వరంగల్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడానికి విచ్చేస్తున్న సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో భారీ బహిరంగసభ ఏర్పాటు చేయడం జరిగింది అని బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాషా పిలుపునిచ్చారు. ఈ రోజు తొర్రూర్ లో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఖాజీపేట లో రైల్వే వ్యాగన్ తయారీ యూనిట్ శంకుస్థాపన కు ప్రధాని నరేంద్ర మోడీ గారు రావడం తెలంగాణ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్నారనేదానికి నిదర్శనం అని తెలిపారు. తెలంగాణ సమగ్రాభివృద్ధి కి ప్రధాని నరేంద్ర మోడీ గారు ఎలాంటి వివక్ష లేకుండా టీమిండియా స్ఫూర్తి తో క్రృషి చేస్తున్నారు అని తెలిపారు. దాదాపు 6100 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన కు ప్రధాని వరంగల్ కు వస్తున్నారు అని ప్రజలు, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తొర్రూరు మండలం నుండి రెండు వేల మందిని తరలించడానికి వాహనాలు సిద్ధం చేశామని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, ఎస్సీ మోర్చ మహా బాద్ పార్లమెంట్ ఇంఛార్జి అలిసేరి రవిబాబు, రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్, నాయకులు పైండ్ల రాజేష్, రాయపురం రాజకుమార్, కాగు నవీన్, పప్పుశెట్టి సంతోష్, కుమ్మరి కుంట్ల శివ, కొండ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అణిచివేతతో ఉద్యమాలు ఆపలేరు..

● సిపిఐ మండల కార్యదర్శి.. ముప్వ

**శుభ తెలంగాణ :**
ఈరోజు రాష్ట్ర విభజన హామీలు నెరవేర్చాలని, మోడీ తెలంగాణ పర్యటన నిరసిస్తూ, వరంగల్ లో జరిగిన నిరసన కార్యక్రమం సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు గారిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ పైన చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర పునర్విభజనలో భాగంగా ఇచ్చినటువంటి హామీలు బయ్యారం స్టీల్ ప్లాంట్, మైనింగ్ యూనివర్సిటీలు, నవోదయ కేంద్రీయ విద్యాలయాలు, ఐఐఎం, మరియు ఐఐటి లు తెలంగాణలో వెంటనే నెలకొల్పాలని అన్నారు. అలాగే కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి, బ్యాంకులు, ఎల్ ఐ సీ లు, మరియు ఉక్కురక్షణ, తదితర రంగాలను ప్రైవేటుపరం చేసే చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను రద్దు చేసే చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు. అలాగే కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం సిబిఐ, ఈడి, ఎలక్షన్ కమిషన్ మొదలకు సంస్థలను తమ స్వార్థానికి ఉపయోగించుకుంటుందని, ప్రజలు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ సందర్భంగా అన్యాయంగా అరెస్టు చేసిన కామ్రేడ్ కూనంనేని సాంబశివ గారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## దళిత జాతి హక్కుల సాధనకై కృషి చేయాలి



**ఎల్బీనగర్ శుభ తెలంగాణ :** మాదిగ దండోరా ఉద్యమం పుట్టి 29 సంవత్సరాల అయిన సందర్భంగా ఎందరో మహానీయులు త్యాగాలు చేసి వారి ప్రాణాలు సైతం మరిపించి సుదీర్ఘ మాదిగ దండోరా ఉద్యమాన్ని కొనసాగిస్తూ నేటికీ దళిత జాతి హక్కుల కొరకు దళిత అభివృద్ధి కొరకు పోరాడుతున్న ఉద్యమం మాదిగ దండోరా ఉద్యమం. ఈ ఉద్యమాన్ని పుట్టినరోజు పండుగగా జరుపుకోవడం మాదిగ జాతికి ఎంతో సంతోషకరమైన విషయం మాదిగ దండోరా పుట్టిన రోజు పండుగ జరుపుకోవడం చైతన్యపురి డివిజన్ మారుతి నగర్ లో టిఎస్ ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో మాదిగజాతి ముద్దుబిడ్డ జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న సమక్షంలో దండోరా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ మాదిగ దండోరా ఉద్యమ పుట్టినరోజు వేడుకలలో జాతీయ అధ్యక్షుడు మేడి పాపన్నతో పాటు రాష్ట్ర కార్యదర్శులు రంగారెడ్డి జిల్లా నాయకులు ఎల్బీనగర్ నియోజకవర్గం నాయకులు చైతన్యపురి డివిజన్ కమిటీ దళిత జాతి ఆత్మ అభిమానులు సంఘసంస్కర్తలు కులాభిమానులు కలిసి సంతోషంగా మాదిగ దండోరా ఆవిష్కరణ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం చైతన్యపురి డివిజన్ ఎమ్ఆర్పిఎస్ టీఎస్ కమిటీ ఆధ్వర్యంలో జరుపుకోవటం ఆనందకరంగా ఉందని ఎల్బీనగర్ నియోజకవర్గ అధ్యక్షులు ద్యావని నరసింహ తెలిపారు.

## భారత యాదవ సమితి మండల కన్వీనర్ గా యుగేందర్ యాదవ్



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** భారత యాదవ సమితి (బివైఎస్) తొర్రూరు మండల కన్వీనర్ గా మండలంలోని హరిపిరాల గ్రామానికి చెందిన వల్లపు యుగేందర్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాసరి నాగేష్ యాదవ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దాసరి నాగేష్ యాదవ్ మాట్లాడుతూ....యుగేందర్ యాదవ్ యాదవ సంఘం నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్న సందర్భంగా వారి సేవలను గుర్తించి ఈ పదవి అప్పగించడం జరిగిందన్నారు. అనంతరం నూతన మండల కన్వీనర్ యుగేందర్ యాదవ్ మాట్లాడుతూ...నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు దాసరి నాగేష్ యాదవ్ మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధి రమేష్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు యల్లావుల హరికృష్ణ యాదవ్ మరియు మండల నాయకులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కమిటీ సూచనల మేరకు కార్యక్రమాలను నిర్వహిస్తూ...మండల పరిధిలోని గ్రామ కమిటీలను వేసి భారత యాదవ సమితి సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

